:: "శ్రీమద్రామాయణం – బా ల కా ం డ – సకలసంపత్ప్రదం" ::

:: రచన : శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులు – 13.05.2022 ::

:: గానం : శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్, ఆస్థాన విద్వాంసులు, తి.తి.దే. ::

01. పల్లవి : త్రికరణశుద్ధిగా చేసినపనులకు దేవుడుమెచ్చును లోకముమెచ్చును ।
ఒకటి కోటి గుణితంబగు మార్గములుండగ ప్రయాస పడనేల ॥
॥ త్రికరణ ॥

02. చరణం : తనమనసే పరిపూర్ణమైన గోదావరి గంగా కావేరి ।
కనకబిందు యమునా గయాది ముఖ్య క్షేత్రంబుల సంతతమున్ ।
దినకర సోమ గ్రహణకాలముల తీర్థాచరణలు చేసిన ఫలములు ।
తను దానే సిద్ధించును వూరకే దవ్వులు తిరుగగ మరియేల ॥
॥ త్రికరణ ॥

03. చరణం : హరియను రెండక్షరములు నుడివిన అఖిల వేదములు మంత్రములు ।
గరిమ ధర్మశాస్త్ర పురాణాదులు క్రమమున చదివిన పుణ్యములు ।
పరమ తపోయోగంబులు మొదలగు బహుసాధనముల సారంబు ।
పరిపక్వంబై ఫలియించంగా బట్టబయలు వెదకగ నేల ॥
॥ త్రికరణ ॥

04. చరణం : మొదల శ్రీ వేంకటపతికిని చేయెత్తి మొక్కినమాత్రము లోపలనే ।
పదిలపు షోడశదాన యాగములు పంచ మహా యజ్ఞంబులును ।
వదలక సాంగంబులుగా చేసిన వాడేకాడా పలుమారు ।
మది మది నుండే కాయక్లేశము మాటికి మాటికి తనకేల ॥
॥ త్రికరణ ॥

- - -